GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి అస్వస్థత

**టీ మీడియా, మార్చి 7,హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు స్వల్ప అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్లు ఆయనకు యాంజియోగ్రామ్ చేశారు. గుండెనరాల్లో బ్లాక్స్ ఉన్నట్లుగా గుర్తించారు. వైద్యం చేసి గుండెకు స్టంట్ వేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. రేవంత్ రెడ్డి మరో తమ్ముడు కొండల్ రెడ్డి మెడికవర్ ఆసుపత్రికి వచ్చి సోదరుడి వద్ద ఉన్నారు.

సంపుటి : 6 | సంచిక : 203 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : మార్చి 08-2024 | పేజీలు : 3

## ప్రజల కోసమే ఒక మెట్టు దిగా..

# రాజకీయాల కోసం కాదు

### సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 7, హైదరాబాద్:** రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. సికింద్రాబాద్‌లోని అల్వాల్ టిమ్స్ సమీపంలో సీఎం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాజీవ్ రహదారిపై 11 కిలోమీటర్ల పొడవుతో 6 లేన్లతో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రూ. 2,232 కోట్లతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వైపు వెళ్లే వారికి ప్రయాణం సులభం కానుంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీని ద్వారా మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని రేవంత్ విమర్శించారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీని,



రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భైముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణశాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిందన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని తెలిపారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం రాష్ట్రానికి సహకరించిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలకు శిక్ష పడిందని దుయ్యబట్టారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారం.

ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు. అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి చేశారా? ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే. కేసీఆర్ హయాంలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం రాలేదు. అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. మా పోరాటం ఫలించిందని కేటీఆర్ అంటుండు.. ఏం పోరాటం చేసిండు. ట్విట్టర్‌లో పోస్టులు పెట్టుడా? మేం అనుమతులు తీసుకొస్తే ఆయన పోరాటం అని చెప్పుకుంటుండు. ఈ వేదికగా కేటీఆర్‌కు నేను సూచన చేస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలి. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలి. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే ఆయన్ను కంచె వేసి కాపాడుతారు. అని రేవంత్ పేర్కొన్నారు.



# నామ గెలుపే ఏకైక లక్ష్యం

### పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశంలో బి ఆర్ ఎస్ నేతల ఉద్ఘాటన

**టీ మీడియా, మార్చి 7,ఖమ్మం బ్యూరో :** రానున్న పార్లమెంట్ ఎన్నికల సంగ్రామంలో అబద్ధాల కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి ,అభివృద్ధి ప్రదాత,బడుగు బలహీన వర్గాల పెన్నిధి నామ నాగేశ్వరరావును మంచి మెజార్టీతో గెలిపించుకుని, పార్లమెంట్‌కు పంపుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఖమ్మంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరావు, సండ్ర వెంకటవీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు,కొండబాల కోటేశ్వరరావు , బాణోత్ మదన్‌లాల్ తదితరులు మాట్లాడారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దం నామ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకై పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున గళం విప్పిన సత్తా ఉన్న నాయకుడు నామ అని కొనియాడారు.కేసీఆర్,కేటీఆర్ దిశా నిర్దేకత్వంలో పార్లమెంట్‌లో తెలంగాణ గురించి పోరాడిన గొప్ప నాయకుడు నామ అని పేర్కొన్నారు. ప్రస్తుత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నామ గెలుపు అత్యంత అవశ్యమని అన్నారు. కేసీఆర్ , కేటీఆర్ ఖమ్మం జిల్లాకు ఎంతో ఇచ్చారు...కానీ మనం ఆయనకేమి ఇవ్వలేదు..ఇప్పుడు ఆ సమయం వచ్చిందీ..నామను భారీ మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్‌కు గిఫ్టుగా ఇద్దామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరం బాధ్యతతో ఎన్నికల్లో పని చేసి, పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసుకుందామని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ దిశా నిర్ధేశకత్వంలో ప్రతి ఒక్కరం సమైఖ్యంగా ముందుకు పోదామని అన్నారు. నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో అతికొద్ది సమయంలోనే ఎంతో మార్పు వచ్చిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ సునాయసంగా గెల్చుకుని తీరుతుందని అన్నారు.గత 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజాజీవితంలో ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటున్నానని అన్నారు.ప్రజలే నా ఆయుధమని, వారి దీవెనలే నాకు గెలుపు ఆశీస్సులని, తప్పకుండా మంచి మెజార్టీతో గెలుస్తానని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపితే పార్లమెంట్‌లో జిల్లా ప్రజల గొంతుకై, సమస్యలపై గళం విప్పానని,తెలంగాణ ఏర్పాటు సమయంలో కూడా పార్లమెంట్‌లో తన మొదటి ఓటును వేసి, తెలంగాణ ఏర్పాటులో ముందున్నానని అన్నారు.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని,గత పదేళ్లలో సుభిక్షంగా ఉన్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు పడుతున్నారని,కరెంట్, నీళ్లు అందక పంటలు ఎండుతున్నాయని,అనేక సమస్యలతో రైతులు ఇబ్బందిపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఖమ్మంలో తన గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం మళ్ళీ తనకే ఉంటుందని నామ పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్ జిల్లాకు మహత్తర అవకాశాలు ఇచ్చారని, ఆయనకు మాత్రం మనం ఏమి ఇవ్వలేకపోయామని, ఇప్పుడు నామ నాగేశ్వరరావు గెలిపించుకుని, గిఫ్టుగా ఇద్దామని చెప్పారు. నామ సత్తా ఉన్నా నాయకుడని, ఢిల్లీలో ఆయన నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలు ఒడ్డి సాధించిన తెలంగాణను అన్నింటా నెంబర్‌వన్‌గా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను కష్టాలు పాలు చేస్తుందని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అంతా సమైఖ్యంగా కలిసి నామ నాగేశ్వరరావును గెలిపించుకుని,పార్టీని మరింత ముందుకు తీసుకుపోదామని పేర్కొన్నారు. నామ గెలుపే రాజకీయ లక్ష్యంగా ముందుకు సాగుదామని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కేసీఆర్,పార్టీ ఇచ్చిన ల్కెన్‌లో నామ పార్లమెంట్‌లో జిల్లా ప్రజల వాణిని ఎంతో బలంగా వినిపించారని, కష్టకాలంలో కార్యకర్తకు అండగా ఉండే నామకు అండగా నిలుద్దామని అన్నారు. నామను గెలిపించుకుంటేనే అందరికీ భవిష్యత్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు.సమిష్టి కృషితో ఎన్నికల కదన రంగంలోకి దూకుదామని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. అన్ని అంశాలు ప్రజలు వివరించి, సమస్యలు గుర్తించి, ప్రజలకు అండగా ఉందామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావును, వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకముందు జిల్లా సరిహద్దుల్లో నుంచి వారిని ఊరేగింపుగా సమావేశ స్థలి వద్దకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా భారీ కార్ల, మోటారు సైకిళ్ల ర్యాలీ జరిగింది. ఈ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, బాణోత్ మదన్‌లాల్, బాణోత్ మదన్‌లాల్, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరకుల నాగభూషణం, బచ్చు విజయకుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మధిర మున్సిపల్ ఛైర్మన్ మొండితోక జయకర్, మైనార్టీ నాయకులు ఖమర్, షౌకత్ ఆలీ,న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చాల తిరుమలరావు, పార్టీ నాయకులు పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, ఉప్పల వెంకటరమణ, డోకుపర్తి సుబ్బారావు, మహేశ్, కృష్ణ చైతన్య, జోగేశ్వరరావు, జెడ్పీటీసీ నాగమణి, కోనేరు చిన్నితో పాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపీలు, జెడ్పీటీసీ,ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీల నియామకాలపై హైకోర్టులో ప్రభుత్వానికి చుక్కెదురు

**టీ మీడియా, మార్చి 7,హైదరాబాద్:** ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను కొట్టివేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణల ఎన్నికను గవర్నర్ పునర్‌పరిశీలించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్



చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌ల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

### నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



నెహ్రూ యువ కేంద్రం మహబూబ్ నగర్ నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొత్తకోట మోడల్ స్కూల్ విద్యార్థులకు వాలిబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థి దశలో క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక. మానసిక ఒత్తిడిని జయించే శక్తి వస్తుంది అని హెడ్ మాస్టర్ శ్రీనివాస్ చారీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీవిపి జిల్లా అధ్యక్షులు రవి యాదవ్, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్, ఉపాధ్యాయులు నరేష్, పీఈటీలు రాధిక, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2023-24 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ సమావేశము

**టీ మీడియా, మార్చి 7, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ నకు సంబంధించిన బడ్జెట్ (ప్రత్యేక) సమావేశమును గురువారము స్థానిక ఎం.ఎన్.ఆర్ గార్డెన్ నందు చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశములో జెఏఓ సి.హెచ్.అనితా దేవి బడ్జెట్ ఎజెండాను చదివి వివరించగా కౌన్సిల్, కో-ఆప్షన్ సభ్యులు బడ్జెట్ ను ఏకగ్రీవముగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి,జిల్లా అదనపు పాలనాధికారి బి.రాహుల్, కమిషనర్ ఎన్.మురళీ కృష్ణ, వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు , కో-ఆప్షన్ సభ్యులు,పి.కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారి, జే ఏ ఓ సి.హెచ్. అనితా దేవి,మున్సిపల్ సహాయక ఇంజనీర్ ఏ. అచ్యుత్,సానిటరీ ఇన్స్పెక్టర ఈ. వసంత్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్,కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొనడం జరిగినది.



## ప్రపంచ మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే మోడీ ప్రధాని కావాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట పట్టణంలో మన కోసం మోడీ కోసం మనం, మరొకసారి మోదీ ప్రభుత్వం డిజిటల్ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిదని మోదీ హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తాడని కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు హామీ ఇచ్చి నెరవేర్చాడని, అయోధ్య రామాలయం నిర్మాణానికి హామీ ఇచ్చి నెరవేర్చాడని, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ చట్టం రద్దు తీసుకొస్తారని హామీ ఇచ్చి నెరవేర్చాడని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చాడని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా అవినీతి లేని పాలన కొనసాగిస్తానని హామీ ఇచ్చి దాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నాడని పేద మహిళలకు కట్టెల పొయ్యి మీద వంట చేసే అసౌకర్యాన్ని దూరం చేసి 10 కోట్ల ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందించాడని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్ల పక్కా ఇళ్లు నిర్మించాడని, కరోనా మహమ్మారితో అతలాకుతలమైన దేశ ప్రజలకు ఉచిత కరోనా వ్యాక్సిన్ తో జీవితాలు నిలబెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి దక్కిందని కావున హామీ ఇస్తే తప్పక నెరవేర్చే ప్రధాని నరేంద్ర గారికి మరొకసారి అవకాశం ఇవ్వాలని తద్వారా భారత ఆర్థిక శక్తిని ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా నిలబెట్టే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఏ.సీతారాములు, ఆర్.వెంకటేశ్వర్రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాసమోని సాయిరాం, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ నవీన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువమోర్చా నాయకుడు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల ఆర్థిక జీవనోపాధి స్థితిగతులపై సోషల్ వర్క్ విద్యార్థుల ఇంటింటి సర్వే

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**
బీడీ తయారీ విధానం-కులవృత్తులు మేకలు గేదెలు గొర్రెల పెంపకంపై ఆరా విద్యార్థులకు సమస్యలను విన్నవించిన గ్రామ ప్రజలు పామాయిల్ పంటల పెంపకం గురించి రైతులతో చర్చించిన విద్యార్థులు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం-వన నర్సరీ సందర్శన,వర్మీ కంపోస్టు షెడ్డు-డంపింగ్ యార్డును సందర్శించి చెత్త సేకరణపై చర్చ నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామంలో %ూఖ-మీూఔ% డిపార్ట్మెంట్ విద్యార్థుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రూరల్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజల ఆర్థిక జీవనోపాదుల స్థితిగతులపై సర్వే నిర్వహించి బీడీ తయారీ విధానం కులవృత్తులు మేకల పెంపకం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా గ్రామంలోని పల్లె ప్రకృతి వనం హరితహారం-చెట్ల పెంపకం వైకుంఠధామం వర్మీ కంపోస్టు తయారు షెడ్యూల్ పరిశీలించి చెత్తను వేరుచేయి పద్ధతిని తెలుసుకోవడం జరిగింది. క్షేత్ర సందర్శనలో భాగంగా పామాయిల్ పంటల పెంపకం గురించి గ్రామ రైతు నాగన్న నవాజ్ రెడ్డి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ పర్వతాలు, మాధురి సోషల్ వర్క్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. బీసమొల్ల నాగరాజు, రాంపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ స్టూడెంట్, పాలమూరు విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమంలో బిసమొల్ల నాగరాజు (మాజీ ఉపసర్పంచ్) పవన్ కుమార్, మధు, గణేష్, తులసి ,పవిత్ర ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గుక్కెడు నీళ్ల కోసం కటకట..

## ఒక్కో వాటర్ క్యాన్ ధర రూ.2 వేలకు పైమాటే!

**టీ మీడియా, మార్చి 7, బెంగళూర్ :**

వేసవి ఆరంభంలోనే బెంగళూర్‌లో నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. గుక్కెడు తాగునీటి కోసం నగరవాసులు కటకటలాడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో నీటి సంక్షోభం తారాస్థాయికి చేరుకుంది. స్థానికులు నీటి కోసం వాటర్ ట్యాంకర్లపై ఆధారపడటంతో.. ఇదే అదనుగా కొందరు ప్రైవేట్ ట్యాంకర్లు ఇష్టారీతిన అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఒక్కో వాటర్ క్యాన్‌కు రూ.600 నుంచి రూ. వెయ్యి రూపాయలు ప్రైవేట్ ట్యాంకర్లు ప్రస్తుతం ఏకంగా రూ.2 వేలకు పెంచాయి. ధరలు తగ్గించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరడంతో అసలు ప్రాంతానికి రావడమే మానేశారు. దీంతో స్థానికులు ప్రతిరోజూ నీళ్ల కోసం ఆర్‌ఓ ప్లాంట్‌కు వెళ్లాల్సి వస్తోందని, అక్కడ ఒక్కొక్కరికి ఒక్కో క్యాన్ చొప్పున మాత్రమే ఇచ్చేందుకు అనుమతిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.



నీటి కోసం పొడవాటి క్యూల్లో గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తోందని ఆర్ఆర్ నగర్ వాసులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నా అధికారులు స్పందించడం లేదని, కొద్దిపాటి నీటితోనే ఇంట్లో వారంతా సర్దుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. స్నానం చేసేందుకు, వంట చేసుకునేందుకు కూడా తగినంత నీరు ఉండటం లేదని అన్నారు. వంట చేసేందుకు కార్పొరేషన్ నీటిని వినియోగించుకోవాల్సి వస్తోందని, ఆ నీటిని వడపోసి మరిగించి.. తాగేందుకు వినియోగిస్తున్నట్లు ఆర్ఆర్ నగర్‌కు చెందిన మహిళ దివ్య నీటి కష్టాలను ఏకరువు పెట్టారు. గత మూడు నెలలుగా నీటి కొరత వెంటాడుతోందని, తాము నిత్యం బీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (బెంగళూర్ నీటి సరఫరా, సీవరేజ్ బోర్డ్) అధికారికి ఫోన్ చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని చెప్పారు. కనకపుర రోడ్‌లోని ప్రెస్టీజ్ ఫాల్కన్ సిటీ అపార్ట్‌మెంట్స్ నివాసితులు నీటిని పొదుపు చేయడానికి పునర్వినియోగించలేని వస్తువులను ఉపయోగించాలని కోరింది. నీటి సంక్షోభాన్ని పర్యవేక్షించేందుకు వైట్‌ఫీల్డ్‌లోని మరో సొసైటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించకుంటే రూ.5,000 జరిమానా విధించాలని వారు నిర్ణయించారు. మరోవైపు బెంగళూరులోని నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ ట్యాంకర్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గత వారం చెప్పారు. సమస్య పరిష్కారానికి %దీఔూాదీ, దీదీవీూ% (బృహత్ బెంగళూరు మహానగర పలికే) సభ్యులు సమావేశమై బెంగుళూరులోని అన్ని వాటర్ ట్యాంకర్లను మార్చి 7వ తేదీలోపు నమోదు చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వారందరితో మార్చి 12న సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అక్కడి నీటి కొరతను ఎదుర్కొనేందుకు తాలూకా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడంతోపాటు హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. నీటి సమస్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేయడంతోపాటు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. 236 తాలూకాల్లో.. 219 తాలూకాలు తీవ్రంగా ప్రభావితమవతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు

**టీ మీడియా, మార్చి 7, హైదరాబాద్ :**



ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. 15 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాలలు పని చేయనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి ఇంటికి పంపించనున్నారు. ఇక టెన్త్ ఎగ్జామ్స్‌కు కేటాయించిన పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## కన్నీళ్లతో పరీక్ష రాసిన విద్యార్థిని

**టీ మీడియా, మార్చి 7,విశాఖ పట్టణం :**



నగరంలోని హను మాన్ నగర్‌లో నివాసం ఉంటున్నా లారీ డ్రైవర్ సోమేశ్. కు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి సంపాదించి కుటుంబాన్ని పోషించాడు.పిల్లలను పెద్దవారిని చేశాడు. పెద్దకూతురు మానసికంగా అంత మతిస్థిమితం లేకపోవ దంతో.. చంటి పిల్లలా కాపాడుకున్నాడు. చిన్న కూతురుని చదివించాడు. చిన్న కూతురు ఢిల్లీశ్వరి అన్నీ తానై పేరెంట్స్‌కు చేదోడు వాదోడుగా నిలిచింది.ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోంది చిన్న కూతురు. పరీక్షలు మొదలవడంతో ప్రిపేర్ అవుతోంది. ఈరోజు ఉదయాన్నే పరీక్షకి వెళ్దామని అనుకున్న ఆమెకు.. మరోసారి విధి పరీక్ష పెట్టింది. అనారో గ్యంతో మంచం పట్టిన తండ్రి.. ప్రాణాలు కోల్పోయాడు.ఇద్దరూ కూతుళ్లే ..! అక్క మానసిక స్థితి బాలేదు. తనే అంత్యక్రియలు తండ్రికి చేయాలి. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరు కావాలి. జీవితానికి బాటలు వేసే పరీక్ష కంటే.. తనకు జీవితం ప్రసాదించిన తండ్రికి చివరి కార్యక్రమాలు చేయడమే ముఖ్యం అనుకుంది.పరీక్ష రాసేందుకు వెళ్లనని పట్టుబట్టడంతో.. స్థానికులు నచ్చ చెప్పారు. పరీక్ష అయ్యేవరకు అంత్యక్రి యలు ఆపుదామని చెప్పి.. ఆమెను ఎగ్జామ్ సెంటర్‌కు పంపించారు.పరీక్ష రాసి వచ్చేవరకు తండ్రి మృతదేహం తీసు కెళ్లబోమని చెప్పడంతో.. బాధతో పరీక్షా కేంద్రానికి వెళ్ళింది. గుండె నిండా ఆవేదనతోనే%శా%పరీక్ష రాసి తిరిగి ఇంటికి వచ్చింది. తండ్రికి అన్ని తనై అంత్యక్రియలు చేసి కన్నీటి వీడ్కోలు పలికింది.ఆమె తండ్రి ఆఖరి వీడ్కోలు పలుకుతూ బోరున విలపిస్తున్న దృశ్యాలు అందరినీ కలచివేశాయి

## సీఎం అసమర్ధతతో రాష్ట్రంలో కృత్రిమ కరువు

- ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, మార్చి 7, హైదరాబాద్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో రాష్ట్రంలో కృత్రిమ కరువు వచ్చిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోయలేదని విమర్శించారు. సీఎం రేవంత్ డీఎన్ఏలోనే మోదీతో స్నేహం ఉందని చెప్పారు. ఆయన బీజేపీలో చేరే అవకాశం ఉందన్నారు. గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు చనిపోతుంటే ముఖ్యమంత్రి పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ భాష ఎలా ఉంది.. ఆయనపై కేసులు పెట్టాలన్నారు. మహిళల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లపై న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద దీక్ష చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని రెండు జాతీయ పార్టీలూ చూస్తున్నాయని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవకపోతే ప్రజలకే నష్టమన్నారు.

## నాయకులే జంపింగ్ జపాంగ్‌లు..

- నారా లోకేష్

**టీ మీడియా, మార్చి 7, శ్రీ సత్యసాయి జిల్లా :**

స్వర్గీయ ఎన్టీ రామారావు ఏ ముహూర్తంలో తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఏమోగానీ పార్టీలో నాయకులు మారినా కార్యకర్తలు మాత్రం మారకుండా ఉంటూ వస్తున్నారు. పార్టీ కోసం పనిచేయడమే వారికి తెలుసు తప్ప, ఇతర ఏమీ కార్యకర్తలకు తెలియదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని నారా లోకేష్ కార్యకర్తలను కొనియాడారు. గురువారం శంఖారావం రెండవ విడత కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బీ కే పార్థసారథి అధ్యక్షత వహించగా.. నారా లోకేష్



ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రం పట్ల తనకు ఒక విజన్ ఉందని ఒక ప్రిజనర్ (నేరస్తుడు) చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాధారణంగా జైలుకు వెళ్లిన నేరస్తులకు ఏమి అలవాట్లు ఉంటాయో అందరికీ తెలిసిందేనన్నారు. ఇందులో భాగంగానే వైయస్ జగన్ కు కటింగులు, సెట్టింగులు కటింగ్ లు, ఫిటింగ్ లు అలవాటు పడ్డాయి. అందుకే తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన అనేక రకాల పథకాలను కటింగ్ చేశారు. ముఖ్యంగా చంద్రన్న కానుక, రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక వంటివి ఉన్నాయన్నారు. ఫిటింగ్ విషయానికి వస్తే బల్లపై రూ.10 ఇచ్చి, బల్లకింద రూ.100 లాక్కోవడం జరుగుతోంది. అదేలా అంటే విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, అధిక మద్యం ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ధరలు ఆకాశాన్ని అంటిస్తున్నాయని నారా లోకేష్ విమర్శించారు. ప్రజలు మరో రెండు నెలలు ఓపిక పడితే, ప్రజా పాలన తెలుగుదేశం పాలన రావడం తధ్యమన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై న్యాయం, ధర్మం గెలిచింది

**టీ మీడియా, మార్చి 7, జిన్నారం :**



జిన్నారం మండలం వావిలాల సొసైటీ పై కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానం విగింది అధికార పార్టీ కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాస తీర్మానం పై బిఆర్ఎస్ పార్టీ సొసైటీ చైర్మన్ మరియు డైరెక్టర్ లు హాజరు కాకా పోవడం తో సరైన మెజారిటీ లేక అవిశ్వసం విగిపోయింది ఈ సందర్భంగా వావిలాల సొసైటీ చైర్మన్ డైరెక్టర్ లు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మమల్ని ఎంత మభ్య పెట్టిన డబ్బులు ఏరచూపిన బిఆర్ఎస్ పార్టీ వైపు న్యాయం వైపు వున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సొసైటీ అవిశ్వసం పై చైర్మన్ శంకర్ రెడ్డి కోర్టుకు వెళ్లినందువలన కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 15వ తారీకు వరకు అవిశ్వాసం పై తీర్పుని వాయిదా వేస్తున్నామని తెలిపారు.



## ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో..
### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, మార్చి 7, జిన్నారం :**

జిన్నారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో లిఎంపీపీ రవీందర్ గౌడ్ మరియు ఎంపీడీవో వై అరుణ రెడ్డి. ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ మండల స్థాయి గ్రామాల స్థాయి మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు కుర్చీ ఆటల పోటీలు నిర్వహించి వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల తమ సహకారం ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. గత పదేళ్ల ముందు ప్రజలు ఎలా క్రమశిక్షణతో ఉండే వారో ఇప్పుడు కూడా పిల్లలు తల్లి మాటలే ఎక్కువ వింటారు కాబట్టి మీరే పిల్లలను క్రమశిక్షణతో ఉండేలా చూసుకొని మీలాగే అన్ని రంగాలలో ముందుండేలా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు ఎందుకంటే ఇప్పుడున్నటువంటి రోజుల్లో అనేక విధాలు అయినటువంటి ఎన్నో రకాల చెడు వార్తలు బయట వింటున్నామని అందుకే పిల్లలు తల్లి మాట ఎక్కువ అంటారు కాబట్టి వారికి మీరే క్రమశిక్షణ నేర్పాలని అన్నారు అలాగే మన దేశంలో మహిళ రాష్ట్రపతి, మహిళ గవర్నర్, మన ఎంపీడీవో కూడా మహిళల ఉండటం చాలా గర్వకారణమని అన్నారు అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ.. శుక్రవారం మహిళా దినోత్సవం మహాశివరాత్రి సెలవు ఉండడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ గారిని అడగగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు అలాగే ఐక్యరాజ్యసమితి మహిళలకు కూడా ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని వారు సాధించుకున్నవి వారు ప్రోత్సహించుకొనేలా ఉండటానికి మార్చి 8 ని మహిళా దినోత్సవంగా నియమించటం సంతోషమని ఆరోజు అందరితో కలిసి వేడుకలు జరుపుకోవడానికి మహిళలకు మంచి అవకాశం అని అందరితో కలిసి వేడుకలు అలాగే దేశంలోని మహిళలు 33 శాతం వారికి చదువుల్లో కానీ ఉద్యోగాల్లో కానీ రిజర్వేషన్ లో ప్రభుత్వం ఉద్యోగాలలో కల్పిస్తుందని కానీ జనాభా లెక్కల్లో మాత్రం 50% మహిళలు ఉన్నారని అందరు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఇంకా ముమ్ముందు ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ మహిళలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి. జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్. ఐకే పి ఏటీఎం నరేందర్. డాక్టర్ కోమలి. జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ ఎర్రవల్లి ప్రవీణ్ ఆశ వర్కర్లు ఐకెపి సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## శివస్వాములకు అన్నదానం

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ కేంద్రంలో శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి శివ స్వాములకు అన్నం వడ్డించిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి.



## భక్తుల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధం

**డీఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి**

**టీ మీడియా, మార్చి 7, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో జరుగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు భక్తుల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేశామని డిఎస్పి రవీంద్రనాథ్ తెలిపారు. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులతో మర్యాదగా పూర్వకంగా ప్రవర్తించాలని భక్తులపట్ల దురుసుగా ప్రవర్తించకూడదని నంద్యాల డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి సిఐ శివకుమార్ రెడ్డి సిబ్బంది కి సూచనలు ఇచ్చారు. మహాశివరాత్రి లో విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆయన ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. క్షేత్ర పరిసరాల్లో రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలపకుండా సూచించిన ప్రదేశంలోనే వెహికల్స్ ను పార్కింగ్ పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, పిట్ ప్రగతి, అల్లర్లు మీద ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారం శాశ్వతం కానట్లే.. ఓటమి శాశ్వతం కాదు

- మాజీ మంత్రి హరీశ్ రావు

**టీ మీడియా, మార్చి 7, సంగారెడ్డి :**



ప్రజాస్వామ్యంలో విజయాలు, పరాజయాలు.. పాలక పక్ష పాత్ర, ప్రతిపక్ష పాత్రలు ఉంటాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం నారాయణ్‌ఖేడ్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటు నారాయణ్ ఖేడ్‌లో అటు రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయాన్నికొద్ది తేడాతో మిస్ అయ్యామని చెప్పారు. అధికారం శాశ్వతం కానట్టే ఓటమి కూడా శాశ్వతం కాదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రతి నిత్యం మదిలో ఉంచుకోవాలని సూచించారు. నారాయణ్ ఖేడ్‌లో కాంగ్రెస్ హయాంలో ఏం పనులు జరిగాయో పదేళ్ల బీఆర్ఎస్ శాసన సభ్యుడిగా ఉండి ఏ పనులు చేశారో మీరు చూశారు. నారాయణ్ ఖేడ్ ను నిజాయితీగా నిబద్ధతగా అభివృద్ధి చేశామన్నారు. నీళ్లు లేని చోట నీళ్లిచ్చాం. కరెంటు లేని చోటుకు కరెంటు ..రోడ్లు బాగు చేసుకున్నాం. ప్రజలకు మన కష్టం విలువ ముమ్ముందు తెలుస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్టే. బీఆర్ఎస్ గెలవాలె. తెలంగాణ నిలవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నడు పాల్గొనని, జై తెలంగాణ అనని, అమరుల స్తూపం దగ్గర రెండు పువ్వులు కూడా పెట్టని రేవంత్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుంది? బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ మోసాలను దావత్‌లో, పెళ్లిలో, రచ్చబండలో అన్ని చోట్లా చర్చించండి. ఆలోచించి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పనిపైనే దృష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్‌దే

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



పనిపైనే దృష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్ దక్కుతందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చిన్న ఘర్షణ లేకుండా కేసీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. అత్యంత స్నేహ పూర్వక వాతావరణంలో ప్రజలు మెలిగేలా సుపరిపాలన అందించారని చెప్పారు. ఎంతో మంది ఎన్నో ఆరోపణలు చేసినా, ఇష్టారీతిగా మాట్లాడినా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదన్నారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి రోజు కేసీఆర్‌ను విమర్శించడాన్నే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను తిడితేనే పెద్దవాళ్లం అవుతామనకుంటే ప్రయోజనం ఉండదన్నారు. చేసే పని ద్వారా కేసీఆర్‌ను మరిపించేలా పాలన ఉండాలని హితవు పలికారు. ఇప్పటికైనా దూషణలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని నిరంజన్‌రెడ్డి సూచించారు.

## ఆర్టీసీకి రథ చక్రాలు, పునాదులు వాళ్లే

- మంత్రి పొన్నం ప్రభాకర్

**టీ మీడియా, మార్చి 7, హైదరాబాద్ :**



ఆర్టీసీకి రథ చక్రాలు, పునాదులు డ్రైవర్లేనని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఆర్టీసీ కళా భవన్‌లో ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ నిర్వహించారు. ఉత్తమ ఉద్యోగులకు మంత్రి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పురస్కారాలు అందజేశారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ పేరు మీదుగా మహిళా ఉద్యోగులకు పురస్కారాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా ముందుకెళ్తుందన్నారు. ఉద్యోగుల పీఆర్సీపై సీఎంతో చర్చిస్తానని హామీనిచ్చారు. ఆర్టీసీలో త్వరలోనే నియామకాలు చేపడుతామన్నారు.



## పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దాల పంపిణీ ప్రారంభించిన

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డా. జి చిన్నారెడ్డి, డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**

వనపర్తి తిరుమలయ్య గుట్ట దగ్గర ఉన్న రేడియంట్ హై స్కూల్ దగ్గర పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కమిటీ అద్దాల పంపిణీ కార్యక్రమానికి వారి ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఏఐసిసి కార్యదర్శి, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఏఐపిసి పాల్గొని పూజా కార్యక్రమం అనంతరం పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి , పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వెంకటనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సహదేవ్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, ఏఐపిసి జిల్లా కన్వీనర్ వంశి నాగిరెడ్డి, చీర్ల జనార్ధన్ భాస్కర్, బాబా, జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రత్న కుమార్ రెడ్డి, కృష్ణ కుమార్ రెడ్డి, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరాలు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ముత్యాలు బహూకరణ

**టీ మీడియా, మార్చి 7, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి ముత్యాలు 600 గ్రాములు బహుకరించినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ కు చెందిన దేశ గోని. మహేశ్వరి, శ్రీనివాస్ గౌడ్ దంపతులు డైరెక్టర్. బోయినపల్లి మార్కెట్ కమిటీ బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, అలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ఆహ్వానం

**టి మీడియా, మార్చి 7, పెద్దపల్లి :**

ఓదెల మండలంలోని,పలు గ్రామాల్లో,వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు స్వాగతం పలికి,ఈనెల 12 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని వినతి పత్రం గురువారం అందించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, జంగం కొమరయ్య,సతురి రాజేశం, ఉద్యమకారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రిమూర్తి శివ జయంతి వేడుకలు

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి శ్వేతా నగర్ కాలనీలో 88 వ త్రిమూర్తి శివ జయంతి వేడుకల్లో పాల్గొని శివునికి పూజ చేసిన మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, వారి పెద్ద కుమారుడు ఎఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి శివ జయంతి వేడుకలో పాల్గొని శివునికి పూజలు చేసినారు. ఈ వేడుకల్లో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్, బి కృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో గత నెల 27వ తేదీన పెద్దగూడెం డబుల్ బెడ్ రూమ్ సమీపంలో బైక్ ప్రమాదంలో గాయపడి మృతి చెందిన ఎం.నరేష్ కుటుంబ సభ్యులకు తన తోటి స్నేహితులు 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులు కదిరి సురేష్, బాలరాజు, దాసరి శివ, కదిరి సురేష్ తదితరులు బుధవారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## సూర్యప్రభ వాహనంపై స్వామిఅమ్మవార్లు

**టీ మీడియా మార్చి 7, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 2వ రోజు ఉదయం సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇచ్చారు.రాత్రి రావణ వాహనంపై శ్రీ కామేశ్వరి మహానందీశ్వరులు క్షేత్రమాల వీధుల గుండా పంచాక్షరి మంత్రాల నడుమ గ్రామోత్సవంగా విహరించారు. దేవస్థానంలోపల మరియు నాలుగు మాడవీధుల్లో క్షేత్రబలి జరిగింది.అనంతరం కాలపూజలు,ఉత్సవాది జపానుష్ఠానములు, మూలమూర్తులకు,పరివార దేవతలకు ప్రత్యేక కైంకర్యాలు జరుగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ దాతలు,అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఏఐపిసి కోఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం దశదినకర్మకు బాలరాజు అమ్మ దశదినకర్మకు హాజరైన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు వారి చిత్రపటాల వద్ద పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న, వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఐ సత్య రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు రోహిత్, ఏఐపిసి కోఆర్డినేటర్ వంశీ, నాగిరెడ్డి, నాగార్జున, గొంది, బాబా, అబ్దుల్లా, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు

**టీ మీడియా, మార్చి 7, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో గురువారం పట్టణ మహిళలకు పురపాలక సంఘ కార్యాలయ ఆధ్వర్యంలో పలురకాల పాటల పోటీలు,ఆటల పోటీలు కబడ్డీ,లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, మ్యూసికల్ చైర్ నిర్వహించి గెలుపొందిన వారికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. అలాగే పారిశుద్ధ్య విభాగములో పనిచేయుచున్న పలువురు మహిళలకు శాలువాలతో సత్కరించడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో పుర చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ ఎన్.మురళీ కృష్ణ, వైస్ చైర్మన్ అ్రరం విధ్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ మహిళలు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## పలువురి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన రమేష్ గౌడ్

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణములో వివిధ కారణాల వల్ల మరణించిన పలువురి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వాకిటి. శ్రీధర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అప్పుల బాధలు బరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. అదేవిధంగా ఆంకుర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. రాంనగర్ కాలనీకి చెందిన మనోహర్ గౌడ్ తండ్రి సుధాకర్ గౌడ్ మరణించడం జరిగింది. వీరికి బిఆర్ఎస్ పార్టీ తరపున నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రీధర్ వెంట పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, పుట్టపాక మహేష్, ప్రవీణ్,విట్టా.శశివర్దన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి,విష్ణువర్దన్ రెడ్డి,గోపాల్ రెడ్డి ఉన్నారు.

## మహిళల ఉద్యోగులను సన్మానించిన జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ)

**టీ మీడియా, మార్చి 7, వనపర్తి బ్యూరో :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్బంగా జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయ మహిళల ఉద్యోగులను సన్మానించిన జిల్లా, జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ ) గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్ జాతీయ మహిళా దినోత్సవ సందర్బంగా సర్వే ల్యాండ్ రికార్డు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను, జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) ఘనంగా సన్మానం శాలువాతో పుష్ప గుచ్చాలతో చేశారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పని విజయానికి మహిళా శక్తి అవసరమని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండీ, అన్నింటిని సాధించు తున్నారని మహిళలు లేనిదే ఏ పని కూడా సంపూర్తి కాలేదని దేశానికి మానవలి మనుగడకు స్త్రీ ఒక ఆదిశక్తి లాంటిదని, వీరు లేనిదే సృష్టి లేదని, కొనియాడారు. సర్వే డిపార్ట్మెంట్లో సర్వేయర్లు గా మహిళలు కష్టపడి చేస్తున్నారని,వున్నత చదువులు చదువుకొని ఈ డిపార్ట్మెంట్ లో పని చేసి రైతులకు సరి అయిన న్యాయం చేస్తున్నారని వీరిని అభినందిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి, శ్రీరామ్,కార్యాలయం సిబ్బందిని పరిచయం చేశారు. ఆఫీస్ సిబ్బంది చరణ్ , నిర్మల బాయి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులిచ్చిన ఎమ్మెల్యేలు

**టీ మీడియా, మార్చి 7, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కాకా స్మారక పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల బహుమతి ప్రధానం లో గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,వివేక్ వెంకటస్వామి తనయుడు వంశీకృష్ణ,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు, ఫ్రైజ్ మనీ అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సెప్టెంబర్ తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాకా స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంత క్రికెట్ క్రీడాకారులకు నేషనల్ లెవెల్ లో క్రికెట్ ఆటను అందించడమే కాకా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, యాకుబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, వోడ్నాల శ్రీనివాస్, శివ కిరణ్, సత్యపాల్, సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్

**టీ మీడియా, మార్చి 7, కురుపాం :**




రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాది బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, బిజెపికి వంతపాడే టిడిపి-జనసేన, నిరంకుశ వైసీపి ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. తులసీదాస్ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అవినాష్ ఆధ్వర్యంలో సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్ పాల్గొని మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం గిరిజన, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడి వారి హక్కులను సాధించిందన్నారు. అంతేకాకుండా నిరంతరం వారితో ఉంటూ వారి పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిపిఎంకు ప్రజలు మద్దతిస్తూనే ఉంటారన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో ఒకసారి సిపిఎం అభ్యర్థి గెలుపొందాడని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిని ఎన్నికల బరిలో దించుతామన్నారు. ప్రజలందరూ సంపూర్ణంగా మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. మతోన్మాద సిద్ధాంతాలతో కేంద్ర ప్రభుత్వం క్రిస్టియన్, ముస్లిం మతాల ప్రజలపై దాడులు జరిపి చిత్రహింసలకు గురిచేస్తూ.. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. ఆంధ్రకు ఇస్తామన్న ప్రత్యేకహోదా ఊసేలేకుండా చేసిందని మండిపడ్డారు. 32 మంది ప్రాణ త్యాగం చేసి విశాఖ ఉక్కును సాధించుకుంటే దాన్ని ప్రైవేటుపరం చేయడానికి బిజెపి చూస్తుందన్నారు. ఆ పార్టీకి తోత్తులుగా రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. అటువంటి పార్టీలకు సాగనింపడానికి సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఏకమై రానున్న ఎన్నికల్లో కూటమిగా రాష్ట్రంలో పోటీ చేయనున్నామన్నారు. ప్రజలందరూ గమనించి ఈ కూటమిని గెలిపించడానికి ముందుకు రావాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి గతంలో ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చారాని.. మళ్లీ మనమందరం ఒక తాటిపైకి వచ్చి ప్రచారానికి వెళ్తే కచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. కావున సిపిఎం శ్రేణులు నాయకులందరూ కష్టపడి రానున్న ఎన్నికల్లో మన అభ్యర్థి గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. 10వ తేదీన జరిగే మన్యం బంద్‌తోనే మన ఎన్నికల ప్రచారం ప్రారంభం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుబ్బారావమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.మన్మధరావు, కె.గంగునాయుడు, ఎం.రమణ, ఎం.తిరుపతిరావు, వి.ఇందిరా, నియోజకవర్గంలో గల సిపిఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 400ఏళ్ల నాటి భోళాశంకరుడి ఆలయం

- దర్శన నిమిత్తం సర్వపాపహరణం..

**టీ మీడియా, మార్చి 7, నిర్మల్ జిల్లా:**



పాపాలను కడతేర్చి మోక్షం కల్పించే మహా పుణ్య క్షేత్రం కదిలి పాపహరేశ్వరాలయం. ఈ ఆలయం నిర్మల్ జిల్లా కేంద్రానికి 18 కిలో మీటర్ల దూరంలో కొలువై ఉంది. ఏటా శివరాత్రి మహోత్సవాలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి. ఈసారి వేడుకలకు ఆలయం సర్వాంగసుందరంగా ముస్తాబవుతుంది. 400 ఏళ్ల చరిత్ర గల ఈ కదిలి ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఆనాడు పరుశురాముడు తండ్రి ఆజ్ఞ మేరకు తల్లిని సంహరించగా ఆ పాపవిముక్తి కోసం పరుశురాముడు కదిలిలో శివలింగాన్ని ప్రతిష్టించి పాపవిమోచనం పొందినట్లు చరిత్ర చెబుతోంది. పరశు రాముడు పాపవిముక్తి పొందడంతో ఈ ప్రాంతం కదిలి పాపహరేశ్వరాలయంగా ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ఆలయం ముఖ ద్వారం పడమర దిశగా ఉండటం మరో విశేషం. ఆలయాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడానికి వచ్చిన సమయంలో పెద్ద శబ్దంతో ఆలయ ముఖద్వారం పడమర దిశగా మారినట్లు భక్తులు చెబుతుంటారు. ఈ ఆలయ సమీపంలో ఋషి గుండంతో పాటు 18 రకాల చెట్లతో కూడిన వటవృక్షం ఉంది. ఆలయానికి వచ్చే భక్తులు ఈ ఋషిగుండంలో స్నానాలు ఆచరించి వటవృక్షం చుట్టు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు.ఈ ఆలయంలో ప్రతీ సోమవారం విశేష పూజలు జరుగుతుంటాయి. ముఖ్యంగా శ్రావణమాసంలో ప్రతీ శని, సోమవారాల్లో స్వామివారికి అభిషేకార్చనలతో వాటు అన్నపూజలు నిర్వహిస్తుంటారు. ఈ ఆలయ వెనుక భాగంలో అన్నపూర్ణమాత కొలువుదీరడం ఈ ఆలయానికి మరో ప్రత్యేకత. అన్నపూర్ణమాత కొలువైనందున ఇక్కడ నిత్యాన్నదానం కొనసాగుతుంది. సంవత్సరంలో 365 రోజుల పాటు నిత్యాన్నదానం కొనసాగుతుంటుంది. అలాగే ఈ ఆలయంలో దోషనివారణ పూజలు సైతం విశేషంగా కొనసాగుతుంటాయి. తెలంగాణ ప్రాంతవాసులతో పాటు ఏపీ, మహరాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడ దోష నివారణ పూజలు చేయిస్తుంటారు. ఈ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రతీ ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేల సంఖ్యలో ఈ ఆలయానికి భక్తులు తరలివస్తుంటారు. ఇటు నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా ప్రజలతో పాటు పక్కనే ఉన్న నిజామాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరవుతుంటారు. దీనికి అనుగుణంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శుక్రవారం, మార్చి 8న మహాశిరాత్రి పర్వదినాన స్వామి దర్శనంతో పాటు అర్ధరాత్రి 12 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆర్ జి వన్ ఏరియాలో ఘనంగా మహిళా దినోత్సవం

**టీ మీడియా, మార్చి 7, గోదావరిఖని :**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్ జీవన్ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం సింగరేణి సేవా సమితి భవన్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీవన్ జీఎం చింతల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా, ఇలా రకరకాల పాత్రలు పోషించుతూ సమన్వయంతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ అక్షయపాత్రల అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ప్రతి ఒక్క మహిళ కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల్లో చేరాలని కలెక్టర్లు, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లుగా, ఎదగాలని కోరారు. ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళల్లో చైతన్యం వచ్చిందని మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ,లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలకలక్ష్మీ, కోఆర్డినేటింగ్ అధికారి సీనియర్ పిఓ బంగారు సారంగపాణి, స్టోర్స్ సూపర్వైజర్ రమేష్, కోఆర్డినేటర్ తిరుపతి, మరియు సేవా శిక్షకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం

- మేయర్, కార్పొరేటర్

**టీ మీడియా, మార్చి 7, గోదావరిఖని :**



మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల నిధులు దారి మళ్లించారని స్వార్థ రాజకీయాలకు ఇక్కడ స్థానం లేదని, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో రామగుండం కు పూర్వ వైభవం తీసుకువస్తామని మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చేసిన తప్పిదం వల్ల రామగుండం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. తన అసమర్ధ పాలనతో రామగుండం నిధులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాయని అన్నారు. ఎలాంటి అభివృద్ధి నోచుకోకపోవడంతో ఇక్కడ వ్యాపారస్తులు, నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఇలాంటి అభివృద్ధి కోసం కృషి చేయలేదన్నారు. తన సొంత పనుల కోసం స్వార్థం కోసం పదవి ఉపయోగించుకున్నాడని విమర్శించారు. అభివృద్ధి కోసం కొంతమంది కార్పొరేటర్లు కలిసి ఒక ఫోరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మేయర్ తో కలిసి పనులు చేశామన్నారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ తో కలిసి పనిచేస్తామని తన వెంటే ఉంటూ అభివృద్ధితో పాలు పంచుకుంటామని పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, సాగంటి శంకర్, దొంత శ్రీనివాస్,కొమ్ము వేణుగోపాల్, మేకల సదానందం, కల్వల సంజీవ్, పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్

- ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్

**టీ మీడియా, మార్చి 7, పటాన్చెరువు :**



పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ లోని శ్రీ వైష్ణవి హై స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రమేయం లేకుండా ఈ విశాల విశ్వంలో ఏదీ లేదన్నారు. ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం ఉంటుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణకు రూపం దాల్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, బురిగారి అంజీ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పెంటయ్య, రవి, రాఘవేంద్ర, మణికంఠ,రాజు, తన్వీర్, రహీమ్, అంతయ్య, నవీన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎన్ ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకి గుడ్ న్యూస్..!

**టీ మీడియా, మార్చి 7,హైదరాబాద్:**



టీఎస్ఆర్టిసి ఉద్యోగులు ఆర్టీసీకి రథచక్రాలని త్వరలోనే ఆర్టీసీ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులను అందిస్తామని తెలంగాణ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను కొనియాడారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 48 గంటల్లో మహాలక్ష్మి పథకాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ కృషి చేసిందని పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు జీరో టికెట్ ద్వారా ఆర్టీసీకి ఎలాంటి నష్టం కూడా రాదని వాటిని ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు పొన్నం. అంతేకాకుండా ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సేవలను గుర్తిస్తుందని త్వరలోనే మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీలో ఉత్తమ అవార్డులను అందిస్తామన్నారు. పథకం ద్వారా 24 కోట్ల మహిళలు ప్రయాణించారని అందుకు సంతోషంగా ఉందని అన్నారు పొన్నం. మహిళలకి ఫ్రీ బస్సు సదుపాయం అందిస్తున్నామని ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తూ అనతి కాలంలోనే ప్రజలు మనల్ని పొందినన్నారు.

## స్మశానంలోనే శివరాత్రి వేడుకలు

- స్వయంభువుగా శివయ్య..!

**టీ మీడియా, మార్చి 7, ఆదిలాబాద్:**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లాలోని శివాలయాలు ముస్తాభవుతున్నాయి. అన్ని శివాలయాలు ఒకెత్తు ఆ ఒక్క శివాలయం మాత్రం ఒకెత్తు అన్నట్టుగా అక్కడ పూజ కార్యక్రమాలు సాగనున్నాయి. కారణం ఆ శివాలయం ఉన్నది భూతనాధుడు కొలువై ఉన్నట్లుగా చెప్పే స్మశానంలోనే. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పురాతన చర్లపల్లి గ్రామంలో ఉంది ఆ శివాలయం. చర్లపల్లి గ్రామంలో స్మశానంలో 3 దశాబ్దాల క్రితం ఏకబిల్వ వృక్షం మొలవగా.. అక్కడే స్వయంభువుగా శివయ్య వెలిశాడని భక్తితో శివరాత్రి వేళ స్మశానంలో భక్తి శ్రద్దలతో పూజలు చేస్తున్నారు ఆ గ్రామస్తులు. గత 20 ఏళ్ల నుండి అదే చెట్టు కింద ఆ పరమశివుని గ్రామస్తులు కొలుస్తున్నారు. 10 ఏళ్ల క్రితం ఆలయం నిర్మించుకొని.. శివరాత్రి పండుగ వేళ శివపార్వతుల కళ్యాణం పల్లకి సేవలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్మశానంలోనే సేదతీరే శివయ్యకు మాకు తోచిన కైంకర్యాలను ఇదే స్మశానంలో నిర్వహిస్తున్నామంటున్నారు ఆలయ పూజారి సత్యనారాయణ.అలాగే ఇదే మండలంలోని ఝరీ గ్రామంలో వెలసిన శివాలయం గత 500 ఏళ్ల చరిత్ర కలిగిందని.. చోళ రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారని గ్రామస్తులు చెపుతున్నారు. ఈ గ్రామంలోను శివరాత్రి అంగరంగవైభవంగా సాగుతుంది. శివయ్య ను దర్శించుకునేందుకు స్థానిక మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర నుండి కూడా శివ భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి ఝరీ శివాలయాన్ని దర్శించుకుంటున్నారు.

## సామాన్య రైతు భూములకు రక్షణ ఏది.?

- ఇష్టా రీతిన వ్యవహరిస్తున్న అధికారులు

**టీ మీడియా, మార్చి 7, సంగారెడ్డి :**



సంగారెడ్డి జిల్లా సామాన్య రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది.బడా బాబుల కోసం సామాన్య రైతులను బలి చేస్తున్న అధికారులు.ఇలాంటి సంఘటననే,సర్వే నంబర్ 960/ఈ/1 భూమిలో పట్టా దారున్ని కనీసం సంప్రదించకుండా అతని భూమిలోనుండి రోడ్డు వేస్తున్న వైనం సంగారెడ్డి జిల్లా కలబ్గూర్ గ్రామ శివారులో జరిగింది.ఎవరి భూమి ఐతే మాకేంటి మేము మాకు ఇష్టం వచ్చినట్టుగా మేము చేస్తాం మమ్మల్ని అడిగేవారు లేరు అంటూ చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు.ఇదంతా చూస్తుంటే బడా బాబుల కోసమే ఇదంతా చేస్తున్నారేమో అన్న అనుమానాలకు తావిస్తున్నదని బాధితులు అభిప్రాయపడుతున్నారు.ఇదేమిటని అధికారులను వివరణ కోరగా పట్టా దారులకు అందరికీ చెప్పి వారి అనుమతి తోనే ఇదంతా చేస్తున్నాం అంటూ అబద్ధపు మాటలు చెప్తున్నారు.ఒకవైపు రైతులకు ఇష్టం లేని పనులు చేయొద్దని మాటలు చెప్తూనే ఇలాంటి పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత..

**టీ మీడియా, మార్చి 7,.డిచ్ పల్లి:**



ఇందల్ వాయి మండలంలోని యెల్లారెడ్డిపల్లి గ్రామ వద్ద అక్రమంగా తరలిస్తున్న 33½ క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను పట్టుకొని వాహనంను సీజ్ చేసినట్లు ఆర్మూర్ డివిజన్ పౌరసరఫరాల ఎన్ఫోర్స్ మెంట్ అధికారి వినోద్,ఎ మహేష్ కుమార్ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ఇందల్ వాయి మండలంలోని యెల్లరెడ్డి పల్లి గ్రామం నుండి అక్రమంగా ఒక వాహనం లో పిడిఎస్ బియ్యం తరలిస్తున్నరనే విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పౌరసరఫరాల ఎన్ఫోర్స్ మెంట్ అధికారి వినోద్, ఎ మహేష్ కుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని కేసు నమోదు చేసుకుని పట్టుబడిన బియ్యాన్ని ఒక రైస్ మిల్లు కు తరలించినట్లు వివరించారు.